క్లుప్తంగా

బాధితురాలికి ఆర్థికసాయం

పోరుమామిళ్ల : రంగసముద్రం పంచాయతీ సుందరయ్య కాలనీకి చెందిన చిట్టిబోయిన లక్ష్మిదేవి రుమటాయిడ్ ఆర్థరైట్స్ అనే వ్యాధితో బాధపడుతోంది. పేద కుటుంబం కావడంతో ఆమె వైద్యం ఖర్చులకు మార్కాపురంకు చెందిన పారిశ్రామికవేత్త గొంగల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి వైఎస్సార్‌సీపీ ఐటీవింగ్ బెంగుళూరు టీమ్ సభ్యుల సహకారంతో ఆదివారం లక్ష్మిదేవికి రూ.80 వేలు ఆర్థిక సాయం అందచేశారు. కలసపాడు మండలం పిడుగుపల్లెకు చెందిన నాగేంద్ర తన డిగ్రీ స్నేహితుల సహకారంతో ఆదివారం రూ.30 వేలు అందచేశారు.

గ్రూప్-1 విజేతకు సన్మానం


శ్రీనివాసులును సన్మానిస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

బద్వేలు అర్బన్ : గ్రూప్–1 ఫలితాల్లో విజేతగా నిలిచి డీఎస్పీ (సివిల్) ఉద్యోగానికి ఎంపికైన గోపవరం మండలం బ్రాహ్మణపల్లె పంచాయతీ ఓబులరెడ్డినగర్ గ్రామానికి చెందిన పల్లం శ్రీనివాసులును ఆదివారం పట్టణంలో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయ కర్త కె.రమణారెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారుశీనయ్య, మల్లెంకొండేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ గోవిందరెడ్డి, మున్సిపాలిటీ నాయకులు చెన్నకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

రాజుపాళెం : తలసేమియా చిన్నారుల కోసం ఫ్రెండ్స్ డోనార్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ అన్నారు. కొత్రపాడు గ్రామంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఫ్రెండ్స్ డోనార్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఉమర్, షరీఫ్, మహబూబ్‌పీర్, నాగార్జున, బాబా ఫక్రుద్దీన్, సుబ్బరాయుడు, సుబ్బు, జిలానీ బాషా పాల్గొన్నారు.

అందరికీ దేవుడు ఒక్కడే

అట్లూరు : సర్వమతాలకు దేవుడు ఒక్కడే అని త్రైతసిద్ధాంతం–ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞానవేదిక దుత్తలూరు కమిటీ అధ్యక్షుడు జీ.ప్రసాద్ అన్నారు. ఆదివారం మండలంలో హిందూ ధర్మ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక గోల్డెన్ పార్కులో ఆదివారం లేపాక్షి డిగ్రీకళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలన నిర్వహించారు. ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, కరస్పాండెంట్ రాఘవరెడ్డి, డైరెక్టర్ లోకేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

బ్రహ్మంగారిమఠం: ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం బి.మఠం జెడ్పీ బాలికల ఉన్నతపాఠశాలలో బదిలీ, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఎస్టీయూ జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. రమణారెడ్డి, వై. వెంకటసుబ్బయ్య, మండల శాఖ అధ్యక్షుడు సిద్దారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ చంద్రహాసన్‌రెడ్డి పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ ద్వారా మెరుగైన సేవలు

- నిరుపేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- డి. నేలటూరులో గ్రామ సచివాలయ భవనం ప్రారంభం
- ఎమ్మెల్యే రఘురామిరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

బ్రహ్మంగారిమఠం : సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని డి. నేలటూరులో రూ. 40 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు పరచలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే పక్కాగా అమలు చేశారన్నారు. నిరుపేదలకు పథకాలతో పాటు అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ధ్యేయమన్నారు. మైదుకూరు మండలంలో గంగాయ్యపల్లె పంచాయతీలో ఎర్రపల్లె గ్రామంలో గత ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి కేవలం 2 ఓట్లు వేశారు. అలాంటి గ్రామంలో 700 కుటుంబాలు ఉంటే రూ.18 కోట్లు ఆ గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాలు ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. అటువంటి గ్రామాలకు గడప గడపకు వెళ్లి ఆరా తీస్తే ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్త పరిచారు. మన ప్రభుత్వం అలాంటిది అన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం చేసి చూపుతున్నారన్నారు. మైదుకూరు మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి మాట్లాడుతూ గత చంద్రబాబు పరిపాలన ఇప్పటి మన ముఖ్యమంత్రి పరిపాలన ఎలా ఉందో ఒక్కసారి ప్రజలు పరిశీలించాలన్నారు. ఎవరు బాగా చేసి ఉంటే అటువంటి వారిని ఆదరించాలన్నారు. జెడ్పీటీసీ ఎం రామగోవిందరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు అందిస్తున్న సంక్షేమమే సీఎం జగన్ ముఖ్యమంత్రిగా ఎప్పటికీ ఉంటారన్నారు. ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డికి వచ్చే ఎన్నికల్లో బ్రహ్మంగారి మఠం మండలంనుంచి 10వేల ఓట్లు మెజార్టీ వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఎంపీపీ వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి గ్రామ పంచాయతీ నివాసి అంబవరపు ప్రభాకర్‌రెడ్డి, పీఆర్ ఈఈ రామచంద్రారెడ్డి, సర్పంచ్ మణ్యం భార్గవిరెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నేలటూరు సుబ్బిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మేకల రత్నకుమార్‌యాదవ్, పంచాయతీ నాయకులు మణ్యం శంకర్‌రెడ్డి, మలుగుడుపాడు సుబ్బారెడ్డి, బూదవాడ శేషారెడ్డి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, పీఆర్ ఏఈ ప్రతాప్, గ్రామ సచివాలయ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నిక ఏదైనా వైఎస్సార్‌సీపీకే ప్రజలు పట్టం

చాపాడు : ఎన్నిక ఏదైనా వైఎస్సార్‌సీపీకే ప్రజల పట్టకడుతారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ ప్రభుత్వం వైపే ప్రజల మద్దతు ఉందని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో 66 పంచాయతీల్లో సర్పంచ్ ఎన్నికల్లో ఏగ్రీవాలతో కలిపి 53 చోట్ల వైఎస్సార్‌సీపీ మద్దతుదారులే గెలిచారని, 1062 చోట్ల వార్డు స్థానాలకు ఎన్నిక నిర్వహించగా ఏకగ్రీవాలతో కలిపి 810 చోట్ల వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులే గెలిచారన్నారు. ఈ ఎన్నికలోను టీడీపీకి ఘోర పరాభావం తప్పలేదన్నారు. చంద్రబాబు సొంత నియోజకవర్గంలో సైతం 6 పంచాయతీల్లో 5 చోట్ల వైఎస్సార్‌సీపీ గెలిచిందన్నారు. 2019 ఎన్నికల నుంచి ఇప్పటి వరకూ జరిగిన ప్రతి ఎన్నికలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కడుతున్నారన్నారు. వచ్చే 2204 సార్వత్రిక ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందన్నారు.

ఒకటీ అరా గెలిస్తే.. అధికారంలోకి వస్తారా

మైదుకూరు : గ్రామ పంచాయతీల ఉప ఎన్నికల్లో ఒకటీ అరా వార్డు సభ్యులను గెలుచుకున్న టీడీపీ అధికారంలోకి వస్తామని కలలు కనడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. పంచాయతీల ఉప ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ విజయభేరి మ్రోగించిందన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ ఉప ఎన్నికల ఫలితాలు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు ప్రజలిచ్చిన కితాబని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ మద్దతుదారులకు ప్రజలు ఘన విజయం అందించడం సీఎం వైఎస్ జగన్ పాలనాదక్షతకు నిదర్శనమని అన్నారు.

వైఎస్సార్ సీపీ మద్దతుదారులదే హవా


గుడపురెడ్డి రోశిరెడ్డి


పాలకొలను రమణారెడ్డి


చినమల లక్షుమ్మ

అట్లూరు : బద్వేలు నియోజకవర్గంలో జరిగిన వార్డు మెంబర్ల ఉపఎన్నికలకు సంబంధించి వైఎస్సార్‌సీపీకి చెందిన మద్దతు దారులే అధిక సంఖ్యలో ఏకగ్రీవం కావడం విశేషం. కాశినాయన మండలంలోని గంగనపల్లి పంచాయతీలోని 4వ వార్డు దేరంగుల వెంకటరమణ, 10వ వార్డు గుడపురెడ్డి రోశిరెడ్డి, ఉప్పలూరు పంచాయతీ 1వ వార్డు పాలకొలను రమణారెడ్డి, కోండ్రాజుపల్లి పంచాయతీ 7వ వార్డు చినమల లక్షుమ్మ మొత్తం నలుగురు వైఎస్సార్‌సీపీ మద్దతు దారులే ఏకగ్రీవమయ్యారు. పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల పంచాయతీ నుంచి కుర్రా సుబ్బయ్య, కొత్రపాటిపల్లి పంచాయతీ నుంచి గొడ్లవీటి స్వర్ణలత, రాజాసాహెబ్‌పేట పంచాయతీ నుంచి నాగదాసరి రాములమ్మ, టి.చెలగెరిగెల పంచాయతీ నుంచి దగ్గుపాటి వీరయ్యలు వైఎస్సార్‌సీపీ మద్దతు దారులే ఏకగ్రీవమయ్యారు. అట్లూరు మండలంలోని ముత్తకూరు పంచాయతీలోని 7వ వార్డు మెంబరు టీడీపీ మద్దతు దారు కావడంతో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు పోటీ చేయలేదు. దీంతో టీడీపీ మద్దతుదారు గంగాదేవి ఏకగ్రీవమైంది. గోపవరం మండల కాలవపల్లి పంచాయతీలోని 8వ వార్డు మెంబరు టీడీపీ మద్దతు దారు కావడంతో అక్కడ కూడా వైఎస్సార్‌సీపీ మద్దతు దారులు పోటీ చేయక పోవడంతో టీడీపీ మద్దతుదారు పందీటి సుజాత ఏకగ్రీవం కావడం జరిగింది. బద్వేలు నియోజకవర్గంలో మొత్తం 10 వార్డు మెంబర్లకు నామినేషన్‌లు వేయగా 8 వార్డు మెంబర్లు వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుంది.

అక్టోబర్ 29న ప్రొద్దుటూరు హాఫ్ మారథాన్–2023



మారథాన్‌కు సంబంధించిన ఆహ్వాన పత్రాలను విడుదల చేస్తున్న ఐఆర్ఎస్ అధికారి రామనాథరెడ్డి

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రొద్దుటూరు హాఫ్ మారథాన్–2023 ఐరన్‌మ్యాన్ రన్ ఫర్ యూనిటీని అక్టోబర్ 29న ఉదయం 6గంటలకు రాయల్‌కౌంటీ బైపాస్ వద్ద నుంచి నిర్వహించనున్నట్లు ఐఆర్ఎస్ అధికారి ఉండేల రామనాథరెడ్డి పేర్కొన్నారు. స్థానిక రాయల్ కౌంటీ రిసార్ట్స్‌లో ఆదివారం మారథాన్‌కు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వం, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు సేవాంష్ ట్రస్ట్ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పెద్ద పెద్ద నగరాలు, పట్టణాలలో మాత్రమే ఈ పోటీలను నిర్వహిస్తారని తాము గతేడాది పట్టణంలో నిర్వహించిన హాఫ్ మారథాన్‌కు విశేష స్పందన లభించిందన్నారు. ఈ పరుగు పోటీల్లో పాల్గొనే వారు అక్టోబర్ 15వ తేదీ లోపల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం 9177739100, 8019880995 నంబర్లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సేవాంష్ ట్రస్ట్ కోశాధికారి వద్ది మురళి, కార్యనిర్వాహకులు అహమర్‌బాషా, ప్రసాదరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రభుకుమార్ పాల్గొన్నారు.

మణిపూర్ అల్లర్లు దారుణం

ఖాజీపేట : రాష్ట్రంలో జరుగుతున్న దాడులు దారుణం.. వెంటనే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని అనిచివేయాలని చర్చి ఫాదర్లు విజయభాస్కర్, శేఖర్, హెబ్‌నేజర్‌లు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మణిపూర్ రాష్ట్రంలో జరిగిన అల్లర్లుకు నిరసనగా ఖాజీపేటలో ఆర్‌సీఎం చర్చ నుంచి ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాను పట్టుకుని శాంతి కోసం నినదించారు. వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ఇంకా కులాల మధ్య చిచ్చు పెట్టేలా, వర్గ విభేదాలతో దాడులు చేసుకోవడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తే ఇలాంటి సమస్యలు వచ్చేవి కావన్నారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు


పుట్టవీధిలోని పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు

ప్రొద్దుటూరు కల్చరల్ : నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని పలు పుట్టల వద్ద, ఆలయాల్లోని నాగుల కట్ట వద్ద సందడి నెలకొంది. ఉదయం నుంచి భక్తులు ఆలయాల వద్ద బారులు తీరారు. తమను కాపాడమని కోరుతూ పుట్టల్లో పాలు పోసి చలివిడి, నువ్వుల ఉండలను నైవేద్యంగా సమర్పించి కొబ్బరి కాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని పుట్టవీధిలో భక్తులు పుట్టవద్ద పూజలు చేసేందుకు తెల్లవారుజామునే చేరుకున్నారు. స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని నాగుల కట్ట వద్ద భక్తులు పెద్ద ఎత్తున చేరుకుని నాగదేవతా విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ సభ్యులతో సహా పుట్టలు, విగ్రహాల వద్ద పూజలు చేసి రక్షాదారం కట్టుకున్నారు. స్థానిక ముక్తిరామలింగేశ్వరాలయం, రామాలయం, చెన్నకేశవస్వామి, రాజరాజేశ్వరి, రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయాలలోని నాగదేవతా విగ్రహాలకు, పలు ప్రాంతాలలోని పుట్టలకు ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు.

నేడు ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం

చాపాడు : ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దగురువళూరు గ్రామంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు.

గుండె వ్యాధిగ్రస్తులకు ఉచిత పరీక్షలు

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక లక్ష్యా కార్డియాక్ సెంటర్‌లో ఆదివారం గుండె, కంటి వ్యాధి గ్రస్తులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్ హరిత మాట్లాడుతూ ప్రతి నెల మూడవ ఆదివారం తమ ఆస్పత్రిలో గుండె, కంటి వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు.

వెల్లాల పార్వతీదేవికి పూజలు

రాజుపాళెం : వెల్లాల గ్రామంలోని శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయంలో ఉన్న పార్వతీదేవికి శ్రావణ మాసం కావడంతో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామునే మల్లె, జాజి, కనకాంబరం పూలు, 101 నిమ్మకాయలు వేసి అమ్మవారిని అర్చకుడు వెంకటాచలపతి శోభాయమానంగా అలంకరించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు కానాల బలరామిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రామమోహన్, భక్తులు అమ్మవారిని దర్శించుకొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

గోపవరం : మండల సర్వసభ్య సమావేశం మంగళవారం జరుగుతుందని ఎంపీడీఓ హరినారాయణ తెలిపారు. ఎంపీపీ ధనలక్ష్మి అధ్యక్షత వహిస్తారని జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు హాజరు కావాలన్నారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసర వస్తువులు అందజేత

ప్రొద్దుటూరు కల్చరల్ : నంగనూరుపల్లె రోడ్డులోని ప్రొద్దుటూరు మదర్ థెరిసా వృద్ధాశ్రమానికి ఆర్‌కే హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ వారి సహకారంతో 20 వేల రూపాయలు విలువ చేసే నిత్యావసరవస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా మన ప్రజాసేవాసమితి అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ మాట్లాడుతూ కువైట్‌కు చెందిన ఆర్‌కే హెల్పింగ్ హ్యాండ్స్ వారు తమ సంపాదనలో ప్రతినెలా కొంత మొత్తాన్ని వృద్ధాశ్రమాలకు ఇవ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నగర కార్పొరేషన్ డైరెక్టర్ మురళీధర్, సమాజ సేవకుడు సూర్యనారాయణ, మీకోసం సేవా సంస్థ అధ్యక్షుడు విష్ణువర్దన్, శివశంకర్, ఆశ్రమ నిర్వాహకుడు రాజేష్, శివశంకర్, హాజీ బాషా తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బి.కోడూరు : ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన దోమలను నివారించవచ్చని బి.కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ వినీత్‌కుమార్‌రాజు, డాక్టర్ ఉదయ్‌కిరణ్‌లు పేర్కొన్నారు. ఆదివారం బి.కోడూరులో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ నుండి గ్రామపురవీధుల్లో వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించి దోమల ఉత్పత్తిని పూర్తిగా అరికట్టవలసిందిగా గ్రామ ప్రజలకు తెలియచేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి నాగమణి, ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాసరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు జాన్‌విలియం, విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ రామచంద్రయ్య, యల్‌డి కంప్యూటర్ రాజమ్మ, ల్యాబ్‌టెక్నీషియన్ చంద్రశేఖర్, స్టాఫ్‌నర్సులు విజయలక్ష్మి, సునీత, వేదవతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఉద్యోగానికి ఎంపిక


బొంత పావని, మహేష్ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు కల్చరల్ : కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే గ్రూప్ ఫలితాల్లో డీఎస్పీ ఉద్యోగానికి ఎంపికయ్యానని బొంతా పావని పేర్కొన్నారు. ఆదివారం శ్రీకృష్ణాలయం యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో బొంత పావని, మహేష్ దంపతులను కృష్ణాలయంలో శాలువాకప్పి, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు, అత్తామామ, భర్త ప్రోత్సాహంతోనే ఉద్యోగం సాధించానన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దానిని సాధించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేస్తే విజయం సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, డాక్టర్ నాగార్జున, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, బీసీ ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షుడు బొర్రా రామాంజనేయులు, బీసీ సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ సోమా లక్ష్మీనరసయ్య, సందు శివనారాయణ, ఎస్ఐ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజయోత్సవ ర్యాలీ


ర్యాలీలో కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

ప్రొద్దుటూరు కల్చరల్ : కొత్తపల్లె గ్రామ పంచాయతీ 13వ వార్డు సభ్యుడుగా ఎన్నికైన కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఆదివారం మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, 13వ వార్డు సభ్యుడిగా గెలిచిన కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ర్యాలీగా కొత్తపల్లె పంచాయతీలోకి వెళ్లారు. అక్కడి ప్రజలు వారికి పూలమాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలుకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో తమను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

దోమల నియంత్రణతోనే వ్యాధులు దూరం

అట్లూరు : దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని, వాటిని నియంత్రించడం ద్వారానే వివిధ రకాల వ్యాధులను దూరం చేయవచ్చని సిద్దవటం మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు, కమ్యూనిటీ హెల్త్ అధికారి సి.మురళీకృష్ణలు పేర్కొన్నారు. ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయంలో డాక్టర్ సర్ రొనాల్డ్ రాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించి అవగాహన సదస్సును నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్య సిబ్బంది జీ.మాణిక్యమ్మ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు క్రైం : దోమల పెరుగుదలను నివారించడం వల్ల వ్యాధులను పూర్తిగా నియంత్రించవచ్చని డాక్టర్ హిమబిందు తెలిపారు. జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా వైఎంఆర్ కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆదివారం ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎంవీ సుబ్బారెడ్డి, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఆటోలు నడపాలి

ప్రొద్దుటూరు క్రైం : ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఆటోలను నడపాలని ట్రాఫిక్ సీఐ యుగంధర్ తెలిపారు. పట్టణంలోని ఎర్రగుంట్ల రోడ్డు సర్కిల్‌లో ఆదివారం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగి ఉండాలన్నారు. యూనిఫాం లేకుండా డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. ప్రయాణికులు ఆటోల్లో ఏవైనా వస్తువులను మరచి పోయి వెళ్తే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్లలో వాటిని అప్పగించాలని సూచించారు. అతివేగంతో డ్రైవింగ్ చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

ప్రశాంత జీవనం సాగించాలి

రాజుపాళెం : గొడవలు చేసుకోకుండా ప్రశాంత జీవనం సాగిచాలని ఎస్ఐ ఎం.రాజగోపాల్ అన్నారు. మండల కేంద్రమైన రాజుపాళెంలోని ఎస్సీ కాలనీలో ఆదివారం తెల్లవారుజామున నాకాబంది నిర్వహించి వీధుల్లో తిరిగారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఫ్యాక్షన్ వల్ల దెబ్బతిన్న కుటుంబాలు ఉన్నాయే తప్ప బాగుపడిన దాఖలాలు లేవన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని చెప్పారు. కాలనీలో ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సుబ్బారెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువు కోవాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని దండపాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసకుమార్ పేర్కొన్నారు. స్థానిక జేవీవీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆదివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు పోవాలన్నారు. శాస్త్రీయ, ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. జేవీవీ జిల్లా అధ్యక్షుడు బాలబయన్న చేసిన మ్యాజిక్ షో అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ గోవర్దన్, జేవీవీ ఉపాధ్యక్షుడు రాజశేఖరరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, దేవమణి, మురళీగుప్త, జేవీవీ పట్టణ ప్రధాన కార్యదర్శి సునీత, హేమలత, పెంచలయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత


మాట్లాడుతున్న పీఆర్‌అండ్‌ఆర్డీ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి

చాపాడు : ధ్యానం చేసుకోవటం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని లక్ష్మీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన రామచంద్ర మిషన్ ధాన్య కేంద్రాన్ని ఆదివారం నాగార్జునరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం ఒత్తిడితో కూడుకున్న పనుల నుంచి ధాన్యం చేసుకోవడం ద్వారా ప్రశాంతత ఏర్పరచుకోవచ్చన్నారు. ప్రతి రోజూ ధాన్యం చేసుకోవటం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం కాపాడుకునే అవకాశం ఎంతైనా ఉందన్నారు. ప్రతి రోజూ కాకపోయినా కనీసం వారంలో ఒక రోజు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు సురేంద్రనాథ్‌రెడ్డి, రిటైర్డు తెలుగు పండిట్ సాంబ శివారెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వివేకానంద సేవాశ్రమంలో మానవతా దినోత్సవం

పోరుమామిళ్ల : ప్రపంచ మానవతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేష్ ఓబుళాపురం సమీపంలోని వివేకానంద సేవాశ్రమంలో వృద్ధులకు బ్రెడ్ పంపిణీ చేశారు. వివేకానంద సేవాశ్రమానికి రూ.10 వేలు విరాళంగా ఇచ్చారు. ఎన్ఎస్ఎస్ కళ్యాణ్‌కుమార్ పర్యవేక్షణలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ప్రపంచ మానవతా దినోత్సవాన్ని సేవాశ్రమంలో నిర్వహించారు.